సూక్తి మొక్క సంచిక

S1wo·451

శ్రీమత్పరదైవతాయైనమః

సూక్ష్మ మోక్ష సూచకి.

బ్రహ్మశ్రీ తిరుపతి వెంకట శాస్త్రుల వారిచే

రచియింపఁబడిన పద్యాదులలో కొన్నిటిని

దైవభక్తులకుపయుక్త మగునటుల,

వారికత్యంత స్నేహితులగు మల్లంపల్లి భైరవమూర్తి గారిచే

నేర్పరింపఁబడి



స్వకీయ

భైరవముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె

మచిలీబందరు.

దీని వెల— రు ౦-౧-౦

Copyright Registered.

తిరుపతి వెంకటేశ్వర[illegible]

శా॥ ఎన్నోజన్మములెత్తియెత్తి నిను సేవింపంగ గాంచొందలే
కున్నాఁడన్ ; బహుపాతకంబులను నెంతో శోకముం జెందినాఁ
డన్నా! యిఁక సర్వకార్యములనీటంగల్పి గాటంబుగా
నిన్నేగొల్చెద ; బ్రోవుమీ! నన్ను మహానీచాత్ము ; మల్లేశ్వరా! ౧

శా॥ పున్నెంబెన్నఁడుఁ జేసి నే నెఱుఁగ, నేపాపిష్ఠు, న్మహాపాపకం
బున్నండన్ ; పరదూషకుండను ; పశుప్రాయుండ ; దుష్టుండ ; నా
పన్నండన్ ; శరణంటి ; నాపితవు ; నాభాగ్యంబు ; నీచిత్తమో
పన్నార్తి ప్రకరాపహారి ! కృపాపారీణ! మల్లేశ్వరా! ౨

శా॥ కోరన్నిన్ను సమస్తలోకములు నాకుం బట్టముంగట్టఁగాఁ ౩
గోరన్విద్యలనెల్లనూరివడి నాకున్నాటఁబోయెంగ, నే
గోరంగాఁదగినట్టి కోరికను నీకుం జెప్పెదన్, దుష్టసం
సారాబ్ధింగలదుఃఖజాలములనీశా! బాపు మల్లేశ్వరా !

శా॥ పుట్టుంగిట్టును లేనియట్టి పదముం బొందింపఁగాఁజాలు,
చెట్టంబట్టక, సంసృతిం బతి, భవా! చేదాపటులం జెందుచుం
గట్టా! కష్టము నొందువారలను నీకంజూచి యున్నానసం
బుట్టెపోలును ; దీనిఁ గట్టుట కుపాయం బెద్ది? మల్లేశ్వరా! ౪

చ॥ వరములఁగోరి మంచి విలువందగు నాభరణాలు దెచ్చి నీ
కరణి బులిమియఁ జాలు శరణాగతరక్షణ! వేలుపందఱున్
వరములఁగోరఁబోక [illegible] నాకును భక్తియు
స్థిరముగ లేని [illegible] మల్లేశ్వరా! ౫

శా॥ శ్రద్ధాభ్యాసము [illegible] ! సకలలోక ప్రార్థముల్, [illegible]
[illegible]

తిరుపతి వెంకటీయ మల్లేశ్వర నక్షత్ర మాల

శస్త్రాస్త్రార్జనరీతిఁ బద్యములు మెచ్చన్, గుప్పటో? గాక, ది
గ్వస్త్రా! నిన్ను వశంబుఁ జేసికొను భాగ్యం బెన్న? మల్లేశ్వరా! ౬

శా॥ పదరా పాపదరా యటంచు మెడపై పాశంబులం బెట్టి గెం
టుదురా కాలుని భృత్యులంచు మదిలో డొంకింతయున్ లేక నీ
పదభక్తిన్ విడనాడి బంధనయి పాపం బెన్న వార్జించితిన్
గదరా పున్నెము నన్ను వంటి జనులం గావంగ మల్లేశ్వరా! ౭

మ॥ పదివేలం జదువంగ నేల నుపరబ్రహ్మంబు పీవంచు నె
మ్మదిలో నంగనుగొన్నవారె కనమ్మ జాలగా లేని దు
ర్మదులెన్నేని ఁజదింప నేమియగుఁ జేరండ నీ వేటికనీ
పదభక్తిం గృప సేసి బ్రోవుమిఁక కృపాపారీణ మల్లేశ్వరా! ౮

శా॥ బాల్యంబెల్లను క్రీడ సేసరి గెఁబో! ఘామాఱెఁ బ్రక్రియా
లోల్యోద్రేకము చేత యౌవనము నేలంగూలె పంత ప్రమా
మాల్యం బోయన నెప్పు వార్ధకము దా మాసెంగ దాచింతన్;
శల్యంబుల్మిగిలెన్ త్వదీయపదవిన్ సాధింపు మల్లేశ్వరా! ౯

శా॥ కన్నుల్ పద్మములెన్నఁ జన్నులును చక్రంబుల్ఖళా మధ్యమా
మిన్నౌ పున్నమనాటి చందురుని నెమ్మిం బోలు నెమ్మోమటం
చున్నా గాంతలఁ జూచి మోహపడియూరూగున్నన్, గొల్వంగ లే
నన్నా! నాకిక నెట్లు గల్గు గతి? దేవా! బ్రోవు మల్లేశ్వరా! ౧౦

మ॥ తపముం జేయఁగలేదు, దానము ను నేతథ్యంబుగాఁ జేయలే
దెపుడుం, బెద్దలవల్కు చిట్టములయందిచ్ఛం జరింపంగ లే
దిపుడేలాగున నీవ, భవచ్చరితమందిష్టంబు గల్గెన్ సటన్
పైపలుల్లాలకుఁ బ్రోచి బ్రోవుమి నన్ను నీ చాత్ర్యము మల్లేశ్వరా! ౧౧

తిరుపతివేంకటీయమల్లేశ్వరనక్షత్రమాల

శా॥ జననీగర్భములోనఁ గొన్నిదినముల్ సాధుత్వమంతె జెందియుం
టినొ లేదో, వివరింపగాదవలనాళీపుల్లణింపంగ, నీ
కును శక్యంబని యెంచఁబోనసిన, నాకుం జక్కఁగా నీకడ
న్మనవిం జేయఁగనెట్లు శక్యమగు? నన్మన్నింపుమల్లేశ్వరా! ౧౨

మ॥ కలశాలంబును నాదుగర్భమున, నీకన్నిల్వమియంటినా?
బలిమిన్నాదగు నింట, బంటుతనమాపాదించి రమ్మంటినా ?
తులలేనట్టివిసంబుఁ ద్రావుమని నీతో నంటినా? లేక, నీ
తలహస్తంబిడఁ బోతివా? యికను నాతప్పేమి? మల్లేశ్వరా! ౧౩

శా॥ ఆర్యా! తుయ్యారు వారిఁ బ్రోచుటకు, నీవన్యాయమం చెంచితో?
సర్యాటంబులు సల్పఁ బూనితివొ? ఈశా! యేమిగా నెంచితో
వెయ్యేలన్నిను, నమ్మియున్న నను, నీవు బ్రోవలేకున్న, నే
దయ్యంబుల్గరుణింతురయ్య? యిదె గాధర్మంబు మల్లేశ్వరా! ౧౪

శా॥ రారా! బ్రోవర, దేవదేవ! జగతీరక్షాళిదక్షా! కృపా
పారావార! యటంచు నిత్యమును, సేవాపోవ, నీవయ్యయో!
పేరంబుల్వలుపంగఁ గోమటివె? నీవే కాక, పైరెవ్వరు
న్నారీ భూరిజగంబునం దుసదయుల్ . నన్ బ్రోవు మల్లేశ్వరా! ౧౫

శా॥ నన్నుం బ్రోచిన బ్రోవు, బ్రోవకయె యున్నన్ బ్రోవకన్ మాను, నీ
కన్నం గట్టడి లేడటంచు, జగతిం గాటంబుగాఁ జాటెదన్;
నిన్నే సర్వజనంబులందుఁ గో! నమున్నిదింతలో చూపెదన్.
నన్నుం గొట్టిన, రాతఁ గొట్టిననుఁ నీవే కావు, మల్లేశ్వరా! ౧౬

చ॥ ఒడయఁడవంచు నిన్ను, మదిమంచి నుతించ వినించి మాఖ్యలే
తడబడుచుండ నేనినునుదంచితరీతి నుతింప సిగ్గు లే
కొడఁబడు లేక్కలేటఁబడి కొట్టుకపోవఁగ, నక్కపాటి రే

తిరుపతి వేంకటీయ మల్లేశ్వర నక్షత్రమాల

వడిగిన చందమౌను. గిరిజాధిప శ్రీకర మల్లికేశ్వరా! ౧౭

ఉ॥ జనకుఁ డపేక్షఁ బట్టి విజయ్యుగ నర్సుయు వాదుమాట వె
మ్మనమున నుమ్మకుంటి మతిమాలిన వాఁ డనటంటి నీకున
దనులగు వారి రక్షణము ధర్మ మటంటిని తల్లి కడ్పునం
జననము నొందకుండఁగను సల్పుమటంటిని మల్లికేశ్వరా! ౧౮

చ॥ పెద్దలఁ జూచి దండములఁ బెట్టిన నేమి ఫలంబటంచు కా
ర్శ్య వలెం జరించు నతిహీనుల మీనములఁ బట్టి తన్నుచుం
గద్దలు జంపినట్లు గడు కాంచియు వెట్టక నూరకున్న నిన్
నుద్దియు బుద్ధి లేదు గుణశూన్యుఁ డటంచురు మల్లికేశ్వరా! ౧౯

శా॥ పెండ్లామే యొక బెల్లమంచు నెపుడుం బేర్కొంచు నీ నామముల్
ముండ్లం జూచిన రీతిఁ జూచుచును సౌమ్యంబ్రాపుగా నెంచినా
రేండ్లుం బెంటలపాలు జేసితు దదుఃఖించుచు గదాఘీతుఁడై
పండ్లూడంగను గొట్టుచో యమభటుల్ పాపుందు మల్లేశ్వరా! ౨౦

శా॥ ఆ రెబ్బం బ్రౌతిక గెంటు గెంటుమను రాజాజ్ఞ న్వడిన్ మ్లేచ్ఛులి
ద్దరు బెత్తమ్ముల నంటి గెంటిచ నినన్ దయ్యంబ నన్వారి తెం
టరయుం బాప్పగ నేగి యీడ్వఁబడి కంటన్నీరుఁ దానించుగా
నిరటాన్నినా శరణంబు వేఁడడహహా నీచుండు మల్లేశ్వరా ! ౨౧

శా॥ నమ్మన్ రిక్తగ నెంచి రావనైదకా! న్యాయమ్ముగా నెంచి చూ
డన్నీక న్నదరిద్రుఁ డీజగతి నేఁడం జూడగా లేఁడు. లే
కన్నాలోపము లెంచి రావ నైదవా? గాలించి నీలోపమ
ల్గన్నన్ లెక్కకు నెక్కుడౌ గదుక, వేగ న్రక్షుమల్లేశ్వరా. ౨౨

ఉ॥ శంబరవైరి కాక ననిశంబు వయారులకవ్వకొవ్వని

తిరుపతి వెంకటీయమల్లేశ్వరనక్షత్రమాల

ఘంబునమంచి మంచి కుసుమంబుల(బూజ నొనర్చువేళ(గా
సంబరమొందు చేతులు విసంబున నీపదపూజ సేయన
న్నంబలమంత గట్టవెటు నోచినపాపము? మల్లికేశ్వరా! ౨౩.

మ|| జపమున్ జేసెడివారి నవ్వుటయు వేశ్యాగేహసంచారము
ల్విపరీతంబుగ(జేయుటో యువతుల(వీక్షించి కన్గొల్పుటో
యపచారంబులె మంచివంచువర(జేయంబూనుటో కాకనీ
కపచారంబుల్ జేయ లేమనుచు నన్నొప్పింతు. మల్లేశ్వరా! ౨౪.

చ|| ఒడయుడ(నీవు ముద్దుమొగ మొక్కట కరోజున కొక్క సారియొ
ప్పుడైన(జూపినన్ముదము బొందెద నేతయు డబ్బుదక్కమే
నడిగెదనంచులో వల భయంపడనక్కరలేదు. ముందుగా
నుడివెను గాని యేమడుగునో యని రోయించకు. మల్లికేశ్వరా! ౨౫.

శా| పాపాత్ముండనటంచు నెంచి కృపజూప న్నానితో లేదనీ
కే పాపాత్ముడు(గైనసంతతి మిడెనో యేమందునన్నొప్పుచుటల్
పాపంబంచును నీకెత్తో చెను కృపాపక్షంబు(బోనాడితో
గాపాడంగను నేమిసందియ మిదే గాకున్న. మల్లేశ్వరా! ౨౬.

శా|| నీకన్నంగళమార్త్రరక్షణపరా! నీకాంతకున్నం గం
బో కారుణ్యనిధీ. త్వదీయవద లక్ష్మీ దార భాగ్యం కిత
శ్రీశైలాస గిరీంద్రశృంగ విలస చ్ఛ్రీకిన్ సదామంగళం
బేకాలంబున మాకు మంగళములీవే దేవ! మల్లేశ్వరా! ౨౭.

సీసమాలిక.

కుశల మల్లంపల్లి గోత్ర సంజాతుండు మల్లేశపూజాధిమాన హృ
దయుండు(దుదుసన్న రాఘవ్యుండు గురుసుధీ మండల పూజనాసక్తుం

తిరుపతి వెంకటీయమల్లేశ్వరనక్షత్రమాల

డు భూమి సుమండు! పాపాంబికా సతీ పాప యారాధ్యాత పఃఫలంబత్యంత పావనుండు। శంభులింగాఖ్యధసత్తము రామలిం గానుజుండును సుధీ మాననీయు। డానందసాంద్ర చిత్తా బ్జుండు భైరవ కరుణాకటాక్ష వీక్షణబలుండు। మల్లేశభక్త స మాజసంస్థాపకుం డన్నగ్రిత్తుండు భైర వాఖ్యధుండు।

తే॥ గీ॥ ఆత్మ భైరవముద్రాక్షరాలయమున,
కూరుచుని యొక్కదినమున, గూర్మితోడ
దీనిఁ జేయుమటంచుఁ బ్రార్థింప దీని
దెల్పునను జేసినారము, దీనిపేరు
మహితమల్లేశ నక్షత్ర మాలయండ్రు.
కవులు శ్రీపతి వెంకటాఖ్యా పరమతులు.

ఇతి శ్రీతిరుపతివెంకటీయ మల్లేశనక్షత్రమాలికా.

శ్రీత్రిపురసుందరీసమేత శ్రీమల్లేశ్వరప్రీతిరస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

భైరవదండకము

(తిరుపతివెంకటీయ విరచితము)



శ్రీభైరవా! కాశికాపట్టణేశా! నినుం గొల్వఁగా లేరు బ్రహ్మాదులైనం నినుం గొల్వ నే నెంతవాడం? జగం బెల్ల నీవల్లనే పుట్టి గిట్టుం గదా! నీ ప్రభావంబుచేతం సమస్తంబు నీవే యటంచుం మునీంద్రుల్ మనంబందు నిన్నుం ఘనంబొప్పగాఁ గొల్తురా. వేదముల్ నీ ప్రభావంబులే సెప్పనో చంద్రభూషా! విభూతిప్రకాశా! మహాసర్పయజ్ఞోపవీతా! ప్రస్ఫూర్తాభిధేయా! విధేయాళిపాలా! జగద్ధేతుభూతా! మహాజ్ఞాన గాఢాంధకారమ్ములో మున్గి నిన్నుం గనంగా సమర్థత్వముం బొందకం గొందఱీలోకమందుం జరింత్రాత్ములై యంతమందుం మహాఘోర పాపాత్ములౌటన్ మహాకాల దూతాభిభూతత్వముం బొంది యారౌరవాద్యంతరం బందు బాధం దగం బొందఁగా బొందురే వ్వారు నిన్నుం ముదంబారఁగా గొల్తురో వారి నత్యంత కారుణ్యదృష్టిన్ విలోకించి నీలోకమందుంచి నందీశ్వరాద్యుత్తముల్పొందు మర్యాదలం బొందఁగాఁజేసి కాపాడెదౌరా మహాత్మా! ననుం బ్రోవు పాపాత్ముఁడన్. వేరె దిక్కెవ్వఁడుం లేరు నీకన్న నీశా! నమస్తే నమస్తే నమః||



కాళికాస్తవము.

(తిరుపతివెంకటీయ విరచితము)

నాళీకజాద్యదితిజాళీశిరఃకలిత మౌళిప్రభాంచితపదా । నాళీక బంధ్వనలనాళీకశత్రు కిరణాళీస్వరూపనయనా । కేళీవిశేషనిపుణాళీప్రకాండ కృత కేళీవిలాసముదితా । కాళీవచోజితఘరాళీ తనోతు వ చనాళీంకలావిలసితాం॥ ౧.

కంజాలయాది సురకంజాతగంధికర కంజాతపూజితపదా । కంజాతసంజనితకింజల్క పుంజరుచిసంజాగ్రదంబరధరా । పుంజీకృతేంద్రమణిసంజాతరుక్ప్రకర పుంజాతిరంజితకళా । మంజుప్రవాళరుచిగృంజత్కరా వసతు సంజీవనీ మమహృది॥ ౨.

సంతాడితోపరిచరచింతాకదంబనగకాంతారఖేలనరతా । కాంతాభ్రరుక్చికురసంతానమాల్యమధు సంతోషితాళినిచయా । కాంతిప్రపూరజితకాంతామణీగిరిశ కాంతాసితాంశుకృపయా । కాంతేన మామకహృదంతర్గృహం వసతు శాంతాద్యనంత సుగుణా॥ ౩.

మందారచందనవినిందాకరస్మితమందప్రహాసవదనా । కందర్పహాస్పదరవిందప్రసేవన కృతేందిందిరాయితమనాః । సందారితారి జనబృందా కలాకలిత మందార మాల్యనికరా । స్కందాంబికా హృదరవిందే వసేద్విలసదిందిందిరేక్షణకళా॥ ౪.

అంబూద్భవాంబ కసుకంబూప మానగళచుంబత్కపాలని కరా । బింబాధరా జనిత లంబోదరా వర కదంబాటవీ నివసనా । సంబాధితాసుర కదంబా చ తారక జిదంబా చలాధిప సుతా ।

లం

కాళికాష్టకము.

బూల వాసిత ముఖాంబా మదీయ హృదయాం బూద్భవం కల
యుతాం॥ ౫.

గంగాప్రవాహనవభంగావళీసదృశరంగద్వళీవిలసితా।తుంగస్త
నీవరకురంగాంకభూషితవరాంగోల్లసన్మకుటకా। రంగత్సుధాలస
దపాంగీకురంగసుదృగంగోద్భవారిరమణీ। మాంగళ్యవాసితవిరాం
గితనోతుపరమాంగీకలాపసికరం॥. ౬.

హేలావిశేషకలితాలాపతోషితజటాలాక లాదవదనా । శూ
లాయుధామసృణశీలాశుకాలపనలీలాకలావిదవనీ। లీలార్థ చంద్రి
సమఫాలా మనోహరదుకూలాసిలోచ్చయసుతా । బాలాకలాప
రుచిజాలాతనోతుగుణ మాలా మనంతలలితాం॥ ౭.

శోణాధరాలలిత వేణీధరా మదనబాణోపమాన నయనా।ప్రా
ణాశ్రితాభయద పాణీర మోన్నతక రేణూపమానగమనా। శ్రేణీకృ
తాఖిలసురైణీదృగాలపితవీణాస్వనప్రముదితా। కాణాదవాజ్మ్ఖిత
ఫాణీన్యనంతవరవాణీంతనోతుకృపయా॥౮॥ఇతిశ్రీ. ౮.



శ్రీమత్పరదేవతాయైనమః.

తిరుపతివెంకటీయ రంగేశనవరత్నమాలిక.

శా॥ దారిన్నీచులుబూలులంచమిడినందానంబు మోదింతువా
రారామెంగిలిపండ్లొసంగిననువింతౌమోదముంబొందెద
య్యారే!లంచములేనిమాటయనుసామ్యంబేనిజంబాయెగా
[illegible] దకన్ మఱి వేరే లేరుదిక్కెవ్వరున్. ౧

శా॥ దారిద్ర్యంబునఁబొట్టకూటికయి నిందశ్లీంపరాలేదులే.
యారాకట్టగబట్టనిమ్మనుచు నివ్వానింపగాలేదులే.
ధారాళంబగు నొక్కమాటవిను నీతత్వంబునేగోరితిన్.
శ్రీరంగేశ్వరనీవుదక్కన్ మఱి వేరే లేరుదిక్కెవ్వరున్. ౨

శా॥ క్షారంబావిషముండుకుంటయొమహాసర్పంబొలేకున్ననా
భీరాగారమొ గోష్టమో మలినగోపీపీన వక్షోజమో!
యేరీతిన్వసియింతు నామనమునందేలాగు కాలాగునో
శ్రీరంగేశ్వరనీవుదక్కన్ మఱి వేరే లేరుదిక్కెవ్వరున్. ౩

శా॥ భారంబాగిరిమీదఁబెట్టినను నేబాధింపఁగారానుగా
నారధ్యంబులదోలుమంచననుగా నాకార్యసంసిద్ధికై
నారీహత్యనుగట్టుకొమ్మననుగా నాతప్పిదంబేమియో
శ్రీరంగేశ్వరనీవుదక్కన్ మఱి వేరే లేరుదిక్కెవ్వరున్. ౪

శా॥ దారందొంగిలినట్టివాని యనుగుందమ్ముండ నాతండ్రితో
వైరంబొందినవాడఁనామఱియునెవ్వాడన్ననుంబోవగా
భారంబేయగునీకు పాపమయినం జాలింపకందీరునే
శ్రీరంగేశ్వరనీవుదక్కన్ మఱి వేరే లేరుదిక్కెవ్వరున్. ౫

తిరుపతివేంకటీయ రంగేశనవరత్నమాలిక.

శా॥ నేరంబుల్గడుఁజేసినాఁడననుచు న్నిక్కంబుగానీదుచే
తోరాజీవమునందుదోఁచినను నాతోముచ్చటింపంగ నీ
వేరేమైననువచ్చి కూకలిడరాదే? నేనువద్దందునే?
శ్రీరంగేశ్వరనీవుదక్క మఱివేరేలేరుదిక్కెవ్వరున్. ౬

శా॥ ధారంబోయుముసర్వలోకములనౌదార్యంబుతోనంచునే
గోరంబోదుసటంచు భీతివడినాకుందర్శనంబీయవో
క్రూరుండంచుఁబరిగ్రహింపవొమదిన్గోపమ్మొఁజెప్పంగదే
శ్రీరంగేశ్వరనీవుదక్క మఱివేరేలేరుదిక్కెవ్వరున్. ౭

శా॥ సారంబౌ భవదీయనామమును మెచ్చన్నోరురాదెంతొని
స్సారాలాపములన్ వచించుటకువాచాలత్వముల్మెండుచే
తోరితిన్ మరలింపనాతరమె నాతోనీకువాదేలనో
శ్రీరంగేశ్వరనీవుదక్క మఱివేరేలేరుదిక్కెవ్వరున్. ౮

శా॥ ఘోరంబైనతపంబుఁజేయుటకు నాకున్శక్తి నీవీయలే
దేరితిన్గనుగొందునిన్నునికనే నెవ్వారలంజేరుదున్.
గారుణ్యంబెదనుంచి నిక్కముగ వేగన్నన్నురక్షింపుమా!
శ్రీరంగేశ్వరనీవుదక్క మఱివేరేలేరుదిక్కెవ్వరున్. ౯



మంగళహారతి

పరజురాగము ఆదితాళము.

మంగళముపాడరే రంగలరంగను సంగీతభంగిని ॥ మంగళము ॥

భృంగీశసంగీత భంగివినోదికి రంగలరంగ సారంగలోచనలు ॥ మం ॥

(1) సంగరహితప్ర సంగముమాకును సంగుమటంచును సంగశూన్యవ
ను ॥ మంగళము ॥

(2) రంగదుత్తుంగ తరంగానుగంగాత రంగాలవాలవ రాంగాబ్ధి శాయికి॥
మంగళము ॥

(3) మంగళశైలాస శృంగనివాసికి రంగలరంగ మీరంగన జెప్పుడు ॥ మం
గళముపాడరే ॥

(4) భంగములెల్లనుభంగపరచివే గంగరుణించెదు గంగాభకాంతికి ॥మం
గళముపాడరే ॥

(5) రంగద్విలాసనా రంగవాణిదని శృంగారశృంగాట కాంగాక్షిశోకికి ॥
మంగళము ॥

(6) మంగళశ్రీసర్వ మంగళాసంగికి రంగన్మహోత్సవ రంగునకు మీరు ॥
మంగళముపాడరే ॥

10332